సాక్షి విశాఖపట్నం

శనివారం । 28 । జనవరి । 2023



విశాఖకు పంజాబ్ గవర్నర్

గోపాలపట్నం: పంజాబ్ గవర్నర్ భన్వర్‌లాల్ పురోహిత్ శుక్రవారం రాత్రి విశాఖ చేరుకున్నారు. అధికారులు స్వాగతం పలికారు



పాఠశాలల తనిఖీ

విశాఖ నగరంలోని పలు పాఠశాలలను డీఈవో ఎల్. చంద్రకళ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 8లో



క్రీడాకారిణి మీనాక్షికి స్వాగతం

చదరంగం క్రీడాకారిణి ఆలనా మీనాక్షికి విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. 8లో

న్యూస్‌రీల్

జీవో నంబర్ 145 రద్దు హర్షణీయం

దొండపర్తి(విశాఖ దక్షిణ): అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ద్వారా లేఅవుట్ల అభివృద్ధి చేసే ప్రైవేట్ డెవలపర్స్ విధిగా అదనపు 5 శాతం భూమిని ప్రభుత్వానికి ఇవ్వాలన్న జీవో 145ను రద్దు చేయడంపై నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(నేరెడ్కో) ఏపీ అధ్యక్షుడు చైర్మన్ జి.హరిబాబు, అధ్యక్షుడు ఎన్.నగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆ జీవో అమలులో ఉన్న కారణంగా ఏటా 100 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేసే వీఎంఆర్‌డీఏ.. గత ఏడాదిలో కేవలం 9 లేఅవుట్ల అనుమతులకే పరిమితమైందన్నారు. డెవలపర్ల ఇబ్బందులు, రాష్ట్ర ప్రభుత్వానికి తగ్గుతున్న పడిపోతున్న ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ విషయాలపై నేరెడ్కో ఆధ్వర్యంలో నివేదిక తయారు చేసి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మీ, డీటీసీపీ ఉన్నతాధికారి విద్యుల్లతకు సమర్పించినట్లు చెప్పారు. దీనిపై సానుకూలంగా స్పందించి జీవోను రద్దు చేసిన సీఎం జగన్‌కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

అనధికార నిర్మాణాలపై ఫిర్యాదు చేయండి

దాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): జీవీఎంసీ పరిధిలో అనధికార నిర్మాణాలు, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నంబరు 81878 97569కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జీవీఎంసీ పట్టణ ప్రణాళికా అధికారి బి.సురేష్‌కుమార్ సూచించారు. ప్రణాళికా విభాగం స్పందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ స్పందనకు జోన్–2 నుంచి 3, జోన్–5 నుంచి 2, జోన్–6 నుంచి ఒక ఫిర్యాదు వచ్చింది. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ దిగువ స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారి వరకు ఈ ఫిర్యాదులపై వివరణ అడిగి.. పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్యా రత్నకుమార్, నరేంద్రనాథ్‌రెడ్డి, కె.పద్మజ, ఏసీపీలు, టీపీవోలు, టీపీఎస్ పాల్గొన్నారు.

ప్రతి సోమవారం దేవదాయ శాఖ స్పందన

మహారాణిపేట(విశాఖ దక్షిణ): టర్నర్ సత్రం ఆవరణలోని జిల్లా దేవదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వివిధ దేవాలయాలు, సత్రాల్లో పనిచేస్తున్న అర్చకులు, సిబ్బంది వారి సమస్యలను తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా దేవదాయ,ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ (ఏసీ) కె.శిరీష తెలిపారు. అర్హులైన అర్చకులు,సిబ్బంది వారికి అర్చక వెల్ఫేర్ ఫండ్ నుంచి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు పొందడానికి ఆన్‌లైన్ అర్చక వెల్ఫేర్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పోలీసుల అదుపులో లెక్చరర్

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ చైతన్య కళాశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన లెక్చరర్‌ను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భీమిలి సీఐ లక్ష్మణమూర్తి తెలిపిన వివరాలివీ.. నీట్ ప్రిపరేషన్‌లో భాగంగా బుధవారం వారాంతపు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో భాగంగా అనకాపల్లి జిల్లాకు చెందిన అనూష యాదవ్‌ను కెమిస్ట్రీ లెక్చరర్ లలిత విద్యార్థులందరి ముందు మందలించారు. ఈ నెపంతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు అనూష సూసైడ్ నోట్‌లో లెక్చరర్ పేరు రాయడంతో.. ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పలు సీబీఐ కేసుల్లో శిక్షలు ఖరారు

ఎంవీపీకాలనీ: సీబీఐ విశాఖపట్నం ఆధ్వర్యంలో నమోదు చేసిన పలు కేసుల్లో శుక్రవారం శిక్షలు ఖరారయ్యాయి. ఈ మేరకు శుక్రవారం సీబీఐ కార్యాలయం ప్రకటనలో తెలిపింది. సిరిపురంలోని ఐడీబీఐ బ్యాంకు అధికారిపై నమోదు చేసిన కేసుతో పాటు మరో 11 కేసులకు సంబంధించి కోర్టు శిక్షలు ఖరారు చేసినట్లు తెలిపింది. పలు సెక్షన్ల కింద నమోదైన ఆయా కేసుల్లో శిక్షలతో పాటు భారీగా ఫైన్లు విధించినట్లు సీబీఐ కార్యాలయం వెల్లడించింది.

నేడు ఉక్కు విక్రేతల సమావేశం

ఉక్కునగరం: స్టీల్ విక్రేతల సమావేశం శనివారం నిర్వహిస్తున్నారు. నేషనల్ వెండర్స్ ఇంట్రాక్షన్–2023 పేరిట ఉక్కు ఎంపీ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. స్టీల్‌ప్లాంట్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 250 మంది విక్రేతలు సమావేశంలో పాల్గొంటున్నారు. ఇందులో విక్రేతల సమస్యలను ఉక్కు యాజమాన్యం తెలుసుకోవడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఇందులో స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్‌తో పాటు ఇతర డైరెక్టర్లు హాజరుకానున్నారు.

సచివాలయాల కొలువుల భర్తీ షురూ

- ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం
- సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు
- జిల్లాలోని సచివాలయాల్లో ఉద్యోగుల మదింపు ప్రక్రియ
- 429 పోస్టులు ఖాళీలున్నట్లు ప్రాథమిక నివేదిక
- పూర్తిస్థాయి వివరాలతో ప్రభుత్వానికి పంపించేందుకు ప్రణాళికలు

జిల్లాలో శాఖల వారీగా ఖాళీల వివరాలు..

డిపార్ట్‌మెంట్	ఖాళీలు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి	08
సోషల్ వెల్ఫేర్/ట్రైబల్ వెల్ఫేర్	08
వ్యవసాయం/ఉద్యానవనం/సెరీకల్చర్	26
పశుసంవర్ధక/మత్స్యశాఖ/ డెయిరీ డెవలప్‌మెంట్	17
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం	06
రెవెన్యూ	01
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పట్టణాభివృద్ధి	259
హోం శాఖ	14
మెడికల్ అండ్ హెల్త్	90
మొత్తం	429

సాక్షి, విశాఖపట్నం : భారతదేశం ఆత్మ గ్రామాల్లోనే ఉందన్న మహాత్ముడి ఆలోచనలు 75 ఏళ్ల స్వాతంత్య్ర దినోత్సవం తర్వాత కార్యరూపం దాల్చాయి. అది కూడా అక్షర క్రమంలో మొదటి వరసలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోనే బాపూజీ మాటకు పూలబాటని వేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. కుల మత ప్రాంతాలకు అతీతంగా సేవలు ప్రజలకు అందించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కోట్ల మంది ప్రజలకు సేవలందించడమే కాకుండా లక్షల మందికి ప్రభుత్వ కొలువుల పట్టం కట్టారు. ఇప్పుడు మరోసారి ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో.. జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టులపై అధికారులు మదింపు ప్రక్రియ నిర్వహిస్తున్నారు.

దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా గ్రామ, వార్డు వలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రజల విజ్ఞప్తులను ఆ గ్రామంలోనే పరిష్కరించేందుకు వారధిగా పనిచేసే పటిష్టమైన వ్యవస్థగా సచివాలయాలు మారాయి. సచివాలయ వ్యవస్థని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని స్వయంగా ప్రధాని మోదీ కూడా ప్రశంసించడం విశేషం. ఈ సచివాలయాల ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు వెలువరించనున్నట్లు వెల్లడించింది. ఉద్యోగ నోటిఫికేషన్లు ఫిబ్రవరిలో విడుదల చేసి, ఏప్రిల్‌లోపే ఖాళీల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలు పూర్తిచేసే యోచనలో అధికారులు ఉన్నారు. ఈసారి కూడా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోనే భర్తీ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. ఈ మేరకు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయ శాఖ గత తాజాగా పంచాయతీరాజ్ శాఖకు లేఖ కూడా రాసింది. దీనికి సంబంధించి.. జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టుల సంఖ్యపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాలకు పంచాయితీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది.



607 సచివాలయాల్లో 429 ఖాళీలు

విశాఖపట్నం జిల్లాలో మొత్తం 607 వార్డు, గ్రామ సచివాలయాలున్నాయి. ఇందులో మొత్తం 5,232 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా.. తొలి నోటిఫికేషన్ ద్వారా 4,827 పోస్టులు భర్తీ చేశారు. వీరిలో 24 మంది ఉద్యోగుల్లో కొందరు మరణించగా, మరికొందరు ఇతర కారణాల వల్ల రాజీనామా చేశారు. ప్రస్తుతం 4,803 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నట్లు జిల్లా అధికారులు ప్రాథమికంగా నివేదికను రెండు నెలల క్రితం సిద్ధం చేశారు. మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేసుకొని మండలాల వారీగా నివేదికలు సేకరించాలని కలెక్టర్ డా.మల్లికార్జున అధికారుల్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలోని వార్డు సచివాలయాలతో పాటు రూరల్ మండలాల్లోని గ్రామ సచివాలయాల్లో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల సంఖ్య మదింపు ప్రక్రియని డీఎల్‌డీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తుది నివేదిక వచ్చిన వెంటనే పంచాయతీరాజ్ శాఖకు రెండురోజుల్లో పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు.

20 కేటగిరీల్లో ఖాళీలున్నాయి



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల్లో ఖాళీలకు సంబంధించిన నివేదికని సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేస్తూ నిరుద్యోగులకు అవకాశం కల్పించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ప్రస్తుతం ఎనర్జీ అసిస్టెంట్ సహా మొత్తం 20 కేటగిరీల ఉద్యోగులు గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్నారు. అన్ని కేటగిరీల్లోనూ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రాథమికంగా వివరాలు సేకరించాం. త్వరలోనే నివేదికని అందిస్తాం.

– పూర్ణిమాదేవి, డీఎల్‌డీవో, విశాఖపట్నం

దేశ ఆర్థిక నిర్మాణంలో కస్టమ్స్ పాత్ర కీలకం

- స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్
- ఘనంగా 60వ ఇంటర్నేషనల్ కస్టమ్స్ డే

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): భారత దేశ ఆర్థిక నిర్మాణంలో కస్టమ్స్ శాఖ పాత్ర చాలా కీలకమైందని విశాఖ స్టీల్‌ప్లాంట్(ఆర్‌ఐఎన్‌ఎల్) సీఎండీ అతుల్‌భట్ అన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం 60వ ఇంటర్నేషనల్ కస్టమ్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి.. అనంతరం ఆయన మాట్లాడారు. ఆదాయ సేకరణ, వాణిజ్య సౌలభ్యం, దేశ ఆర్థిక సమగ్రతను కాపాడటం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కస్టమ్స్ శాఖ అండగా నిలుస్తోందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలతో పాటు ఓడరేవులపై కస్టమ్స్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమకు, కస్టమ్స్ శాఖకు మధ్య బలమైన సంబంధం ఉందన్నారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కస్టమ్స్ విభాగంలో కూడా మార్పులు వస్తున్నాయని.. ఇది ఎంతో శుభసూచికమన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు ఎండీ జి.జె.రావు మాట్లాడుతూ తన 40 ఏళ్ల అనుభవంలో కస్టమ్స్ శాఖలో ఎన్నో మార్పు వచ్చాయన్నారు. వాణిజ్య రంగాన్ని సులభతరం చేయటంలో ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ఏపీ చీఫ్ కమిషనర్ సంజయ్ పంత్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నేషనల్ కస్టమ్స్ డేను జనవరి 26న నిర్వహిస్తారని.. భారత్‌లో గణతంత్ర దినోత్సవం కారణంగా తర్వాత రోజు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'తర్వాత తరాన్ని పెంపొందించడం, విజ్ఞాన సంస్కృతిని ప్రోత్సహించడం–కస్టమ్స్‌లో భాగస్వామ్యం, వృత్తిపరమైన గర్వం' అనే థీమ్‌తో ఈ ఏడాది కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. కస్టమ్స్ శాఖ ప్రవేశపెట్టిన స్విఫ్ట్, ఈ సంచిత్, తురంట్ కస్టమ్స్ వంటి కార్యక్రమాలు ద్వారా పారదర్శకంగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నం కస్టమ్స్ కమిషనర్ కె.ఇంజినీర్ మాట్లాడుతూ రెవెన్యూ, లక్ష్యాలను చేరుకోవడం విశాఖ జోన్ ముందంజలో ఉందన్నారు. ఎగుమతిదారుల సమస్యలను మూడు రోజుల్లోనే 90 శాతం వరకు పరిష్కరించి.. లక్ష్యాలు చేరుకుంటున్నట్లు చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లు, బంగారం స్వాధీనం చేసుకోవడంలో విజయవాడ సీపీసీ అధికారుల కృషి అభినందనీయమన్నారు. దీని వల్ల విశాఖ కస్టమ్స్ జోన్ యాంటీ స్మగ్లింగ్ జాతీయ మ్యాప్‌లో చోటు సంపాదించుకుందన్నారు. వేడుకల్లో భాగంగా ఎగుమతి, దిగుమతుల్లో ఉత్తమ సేవలందించిన పరిశ్రమల యాజమాన్యాలకు ప్రశంసాపత్రాలు అందించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న ఆర్‌ఐఎన్‌ఎల్ సీఎండీ అతుల్‌భట్

రాజ్యాంగ విలువల్ని నాశనం చేస్తున్న బీజేపీ

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు



మాట్లాడుతున్న బీవీ రాఘవులు

దాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక, విలువలను సర్వనాశనం చేస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. విశాఖ విచ్చేసిన ఆయన శుక్రవారం సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హోదా పేరిట సాధన సమితిలు..తదితర సంఘాలు చేపట్టిన పాదయాత్రకు సీపీఎం పూర్తిగా సంఘీభావం తెలుపుతోందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయానికొస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తానంటుంటే.. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఖండించకపోవడం శోచనీయమన్నారు. ఈ నెల 30న స్టీల్‌ప్లాంట్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజాగర్జనకు సీపీఎం పూర్తి మద్దతిస్తోందన్నారు. ఎస్‌ఏవోబీ విషయంలో భూములు త్యాగం చేసిన మత్స్యకారులకు ప్రత్యేక జెట్టీ నిర్మాణం చేసి ఉపాధి కల్పించాలన్నారు. భూములు త్యాగం చేసిన ప్రజలకు న్యాయం చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆరోపించారు. పట్టణాల్లో ఉండే పేదలకు పని ప్రాంతానికి దూరంగా జగనన్న ఇళ్లు ఇవ్వడం వల్ల వారి జీవనభృతి దెబ్బతింటుందని చెప్పారు. సమావేశంలో సీపీఎం నాయకుడు ఎం.జగ్గునాయుడు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు వేగవంతం



కేజీహెచ్ ఓపీ విభాగాన్ని తనిఖీ చేసి వైద్యులకు సూచనలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట: కేజీహెచ్‌లో జరుగుతున్న సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. శుక్రవారం కేజీహెచ్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ గేటు సమీప ప్రాంతాలు, అత్యవసర శస్త్ర చికిత్స విభాగాలు, గిరిజన సేవా, గిరిజన కేంద్రాన్ని, వైద్యులు విశ్రాంతి గదులు, దంత వైద్య విభాగం, ఔషధ నిల్వలు స్టోరు రూమ్‌లను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపీ విభాగం సమీపంలో జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా ప్రజా మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తాగునీటిని శుద్ధి చేసే ప్లాంట్ తనిఖీ చేసి పక్కనే ఉన్న మురుగు నీటి కాలవలపై పలకలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అత్యవసర శస్త్ర చికిత్స గదుల్లో అవసరమైన చోట ఏసీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కేజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఆర్‌ఎంవో వాసుదేవరావు, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.ఎ.నాయుడు, డీఈఈ మన్మథ రావు ఉన్నారు.

కంబాలకొండలో జీవ వైవిధ్య కేంద్రం



ఐవోసీఎల్ ప్రతినిధులతో ఎంవోయూ కుదుర్చుకుంటున్న డీఎఫ్‌వో

ఆరిలోవ: కంబాలకొండ వన్యప్రాణుల అభయారణ్యంలో తూర్పు కనుమల జీవ వైవిధ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐవోసీఎల్) ముందుకొచ్చింది. ఈ మేరకు ఐవోసీఎల్ సౌత్ ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.శ్రీసంజయ్‌కుమార్‌తో అటవీ శాఖ విశాఖ రేంజ్ డీఎఫ్‌వో అనంతశంకర్ ఎంవోయూ కుదుర్చుకున్నారు. జూ పార్కు సమావేశం మందిరంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో మాట్లాడారు. పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలోని కంబాలకొండ నర్సరీ ప్రాంతంలో జీవ వైవిధ్య కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కేంద్రంలో పర్యాటకుల కోసం బయోడైవర్సిటీ పార్కు, వన్యప్రాణుల సఫారీ, ట్రెక్‌లు, ట్రయల్ పాత్‌లు సిద్ధం చేస్తామన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చిన ఐవోసీఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐవోసీఎల్ ఈడీ శ్రీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణలో తమ సంస్థను భాగస్వామ్యం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సీఎస్సార్‌లో భాగంగా ఈ కేంద్రం కోసం రూ.90లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఐవోసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.పట్నాయక్, సబ్ డీఎఫ్‌వో ధర్మరక్షిత్, ఎఫ్ఆర్‌వో బి.రాంనరేష్, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక వేడుక.. ఆధ్యాత్మిక వీచిక



ఆగమ సదస్సులో స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీని పూలమాలతో సత్కరిస్తున్న పండితులు

- వైభవంగా ప్రారంభమైన శారదాపీఠం వార్షికోత్సవాలు
- వేదమంత్రోచ్ఛరణలతో మార్మోగిన ప్రాంగణం

సింహాచలం : విశాఖ శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు జరగనున్న వార్షికోత్సవాలను పురస్కరించుకుని పీఠం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తొలిరోజు శుక్రవారం వైదిక కార్యక్రమాలతో పీఠం ప్రాంగణం మార్మోగింది. వేద పారాయణలతో ప్రజ్వరిల్లింది. ఉదయం 7.30గంటలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్రసరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి గణపతి పూజ నిర్వహించి వార్షికోత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం యాగశాల ప్రవేశం చేసి పీఠం అధిష్టాన దైవం రాజశ్యామల అమ్మవారి యాగానికి శ్రీకారం చుట్టారు. ఐదు రోజులపాటు టీటీడీ ఆధ్వర్యంలో జరగనున్న శ్రీనివాస చతుర్వేద హవనానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. పెద్ద ఎత్తున పండితులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి సారథ్యంలో నిత్య పీఠ పూజ విశేషంగా జరిగింది. అలాగే సాయంత్రం 6 గంటలనుంచి సాంస్కృతిక కార్యక్రమాలను విశేషంగా నిర్వహించారు. రాత్రి రాజశ్యామల అమ్మవారికి మహా మంగళ హారతి అందజేశారు.



రాజశ్యామల అమ్మవారు

పీఠంలో ప్రముఖులు

విశాఖ శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పలువురు ప్రముఖులు పీఠానికి తరలివచ్చారు. రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు దేవస్థానాల ఈవోలు పీఠాన్ని సదర్శించినవారిలో ఉన్నారు. వీరంతా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు.

వార్షికోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

వార్షికోత్సవాల్లో శనివారం రథసప్తమిని పురస్కరించుకుని అరుణ పారాయణం, సూర్యనమస్కారాల కార్యక్రమాలను నిర్వహిస్తారు. యథావిధిగా రాజశ్యామల యాగం, చదుర్వేద హవనం, చాత్తాద వైష్ణవాగమ సదస్సు నిర్వహిస్తారు. అలాగే శత్రునాశనం కోసం మన్యుసూక్తహోమం (ఇష్టియాగం) నిర్వహిస్తారు.



దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆ శాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్‌లకు జ్ఞాపికలు అందజేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ (కుడి నుంచి ఎడమ)

ఉపాధ్యాయులకు సర్దుబాటు కౌన్సెలింగ్

విశాఖ విద్య: ప్రభుత్వ, జిల్లా పరిషత్ హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్లు సర్దుబాటు కోసమని శుక్రవారం డీఈవో కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫిజికల్ సైన్సు –73, గణితం –170 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే క్రమంలో ముందుగానే సీనియార్టీ జాబితా ప్రకటించారు. దీని ప్రకారం డీఈవో చంద్రకళ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయులు కోరుకున్న చోట పోస్టింగ్ ఇచ్చారు. ఇంగ్లీషు, సోషల్, బయాలజీ సబ్జెక్టులకు ఇప్పటికే సర్దుబాటు చేశారు. కాగా మిగిలిన సబ్జెక్టుల్లో హిందీ సుమారుగా 43, తెలుగు –52 పోస్టుల్లో అర్హత గల వారిని సర్దుబాటు చేసేందకు శనివారం కూడా కౌన్సెలింగ్ నిర్వహించేలా డీఈవో కార్యాలయ అధికారులు షెడ్యూల్ సిద్ధం చేశారు. మరింత పారదర్శకత కోసమని మరోమారు సర్దుబాటు ప్రక్రియ చేపడుతున్నామని డీఈవో చంద్రకళ తెలిపారు.

సిబ్బంది నిర్వాకంతోనే.. : డీఈవో కార్యాలయంలో కొందరు చేసిన తప్పిదాలతోనే సర్దుబాటు ప్రక్రియ మళ్లీ మొదటికొచ్చింది. ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా, ప్రస్తుతం వారు పనిచేస్తున్న ప్రదేశాలకు సమీపాల్లో ఉన్న ఖాళీల్లో ప్రాధాన్యత క్రమంలో పోస్టింగ్ కేటాయించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ ఇక్కడి కొంతమంది అధికారులు, సిబ్బంది తమ స్వప్రయోజనాల కోసమని డీఈవోను తప్పుదోవ పట్టించారనే విమర్శలు ఉన్నాయి.



చదరంగం క్రీడాకారిణి మీనాక్షికి ఘన స్వాగతం

విశాఖ స్పోర్ట్స్: చదరంగం క్రీడాకారిణి ఆలనా మీనాక్షికి విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవలే వుమెన్ ఫిడే మాస్టర్ టైటిల్ అందుకున్న మీనాక్షి బాల పురస్కార్ అవార్డుకు ఎంపికైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అవార్డును అందుకుంది. ప్రధానమంత్రి అవార్డు గ్రహీతలతో ముచ్చటించిన కార్యక్రమంలోనూ పాల్గొంది. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆమెకు డీఎస్‌ఏ సీఈవో పి.నాగేశ్వరరావు, చీఫ్‌కోచ్ సూర్యారావు, గోపాలపట్నం తహసీల్దార్ జయ, చదరంగ సంఘం ప్రతినిధులు, అభిమానులు స్వాగతం పలికారు.

పాఠశాలలు తనిఖీ చేసిన డీఈవో

విశాఖ విద్య: విశాఖ నగరంలోని పలు పాఠశాలలు డీఈవో ఎల్. చంద్రకళ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, స్థానిక విద్యాశాఖాధికారులతో కలసి క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. మధురానగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠ్యాంశాల బోధన ఎలా సాగుతుందనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్నిరకాల రికార్డులను పరిశీలించారు. వారి వెంట ఏపీసీ శ్రీనివాసరావు, ఏపీవో అప్పలనాయుడు, జీసీడీవో ఖలీషా బేగం, పాఠశాల హెచ్ఎం దేముడు బాబు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

విశాఖ విద్య: జాతీయ ప్రతిభా న్వేషణ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష ఫిబ్రవరి 5న జరుగనుందని డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. పరీక్షకు నమోదు చేసుకున్న విద్యార్థులకు హాల్ టిక్కెట్‌లను జారీ చేయటం జరిగిందన్నారు. పాఠశాల యూ–డైస్ కోడ్ ఆధారంగా www.bsc.ap.gov.in అనే వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని, విద్యార్థులందరికీ హాల్ టిక్కెట్‌లను అందించాలన్నారు.













కెనరా బ్యాంక్ Canara Bank — డాబాగార్డెన్స్–II బ్రాంచ్, మెయిన్ రోడ్డు, డాబాగార్డెన్స్, విశాఖపట్నం. ✆ 9440905152

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, విశాఖపట్నం డాబాగార్డెన్స్–II బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ ESPEE అసోసియేట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అరసాడ ఆది శేఖర్, 2) శ్రీ అరసాడ ఆది శేఖర్, 3) శ్రీమతి అరసాడ నాగజ్యోతి గార్లు తేది 17.01.2023 నాటికి చెల్లించవలసిన (కాంట్రాక్చ్యువల్ బకాయి) బకాయి రూ1,54,63,604.58/- (అక్షరాల ఒక కోటి యాభై నాలుగు లక్షల అరవై మూడు వేల ఆరు వందల నాలుగు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు) + వడ్డీలను కలిపి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ విశాఖపట్నం డాబాగార్డెన్స్–II బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 27.02.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 27.02.2023, ఉ॥ గం. 11.30 ని.లకు
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 24.02.2023, సా॥ 5.00 గం.ల లోపు

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

జివిఎంసి పరిధి, పెందుర్తి సబ్-డిస్ట్రిక్ట్, చినముషిడివాడ గ్రామం, టి.ఎస్ నెం.168/1, వుడా ఎల్.పి నెం. 52/2004, తేది: 06.11.2004 ప్రకారం అప్రూవ్డ్ లే-అవుటు, ప్లాట్ నెంలు. 6,7, 9 & 10 (తూర్పు వైపు), 800 చ॥గ॥లు లేదా 668.90 చ॥మీ॥ల స్థలంలోని "సుభద్ర గార్డెన్స్ లే-అవుటు". మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెంలు. 5 & 11, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 8& 9 భాగం. కొలతలు: తూర్పు వైపు: 120 అ॥లు లేదా 36.56 మీ॥లు, దక్షిణం వైపు: 60 అ॥లు లేదా 18.28 మీ॥లు, పడమర వైపు: 120 అ॥లు లేదా 36.56 మీ॥లు, ఉత్తరం వైపు: 60 అ॥లు లేదా 18.28 మీ॥లు. ఫ్లాట్ నెం.501 (నాల్గవ అంతస్తులోని): మొత్తం 800 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్య వాటా 40 చ॥గ॥, 930 చ॥అ॥ విస్తీర్ణం, డి.నెం. 4–129/3/1 కలిగిన ఫ్లాట్ నెం.501. హద్దులు: తూర్పు: ఓపెన్ వరండా, దక్షిణం: ఈ ఫ్లాట్‌కు & ఫ్లాట్ నెం.502కు ఉమ్మడి గోడ, ఉత్తరం: సెట్‌బ్యాక్ స్పేస్, పడమర: సెట్‌బ్యాక్ స్పేస్.

రిజర్వు ధర: రూ. 19,85,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 1,98,500/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, డాబాగార్డెన్స్–II బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.
ల్యాండ్ లైన్ నెం. 0891-2754090, మొబైల్ నెం.9440905152, 9704562348.

తేది: 21.01.2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్





సాక్షి క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

వైజాగ్, మధురవాడలోని లచ్చిరాజు లే అవుట్ నందు 1293 Sq.Yards ఖాళీ స్థలం మరియు కాపులుప్పాడలోని VUDA లే అవుట్ నందు 676 Sq.Yards ఖాళీ స్థలం అమ్మబడును.
సంప్రదించండి:
9949992911

Real Estate

FLAT FOR SALE

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో రూ.25లక్షలకే 2BHK ఫ్లాట్, N/F ఫైఫ్లోర్, కారుపార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం, మెయిన్‌రోడ్‌కు 400 మీటర్ల దూరంలో. ఫోన్ : 98663 21992 [V-3681]

■ **Ready to Occupy : 2BHK, 3BHK** Flats in PVR Luxury Avenue Apartments Near Gayatri Engineering College, Astalakshmi Temple Back Side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V-10077]

■ **DLX Flat For Sale. 1110 Sft. 2 BHK** E/F, W/F, Nr.Sujathanagar, Very Close to BRTS Road. Ready to Occupy. Cont : 98666 66900, 97003 67967 [V- 10075]

■ **Two 3 BHK Flats Ready** to occupy in Fifth floor for sale. Six years old building with good maintenance and amenities. TSR NRI COUNTY II, behind SkyLine Apartments, yendada. Flat No. 503 West Facing, 507 East. Contact : 9010695599, 9059499608. [WB-50448]

HOUSE FOR SALE

■ **Duplex Villas For Sale** at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780424]

■ **Individual House 264sq.yds** For Sale East Facing Three Floors MVP Colony Contact: 8555946476. [WB-50558]

PLOT FOR SALE

■ మధురవాడ శివశక్తినగర్ లే-అవుట్‌లో Plot No.63, 225 చ॥గ॥ (45x45) North / East Corner స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94403 43476, 94401 59702 [V- 775035]

■ **Commercial Plot For Sale. 195** Sqyards, North Facing Commercial VUDA Plot on 100 Feet Double Road at Kommadi Junction, Madhurawada. Ph : 98496 88299 [V- 3679]

PLOT / SITE FOR SALE

■ నర్సీపట్నం - బలిఘట్టం - శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 195 గజాలు (4 సెంట్లు) రెండు రోడ్లు కార్నర్, 40 ఫీట్ రోడ్డు & లంకెలపాలెం - అనకాపల్లి హైవేకి ఆనుకొని సుమారుగా 696 గజాలు (N/F). ఫోన్: 98851 66445 [V- 775025]

TO - LET

■ **2 B/R Flat at Kakaninagar Near** to NH-5 Bus Stop, with Marble Floor, Wardrobes. Ph : 98664 44676 [V- 10090]

■ **3BHK / 2000 Sft Spacious Accommodation** at Aditya Fortune towers semi Furnished gated Community near Cricket Stadium with 2 Lifts, 2 car Parkings, swimming pool. Ph : 98499 89945 [V- 6046]

Services

ASTROLOGY

■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, అమర్‌కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్. ఫోన్: 99666 66659, 94413 89808. www.icasindia.org [V- 7324]

CONSULTANCY

■ **US Based Company Seeking IT- Engi**neer's for US Project's H1B Sponsership available for qualified candidates for 2023 H1B quota. 9959925789, 9440113345. [HA-1498]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4022]

INTERIORS

■ **Interiors at Low Budjet : HDHMR Both** side Laminate Sft 460/-, Marine Grade Ply Sft 550/-, Semi Modular Kitchens@580/- With in City Limits Call us for Survey. Ph : 83408 86999 [V-775031]

OLD AGE HOME

■ డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం- విశాఖ. ఫోన్ : 93921 74471 / 72 [V- 1709]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11434]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775085]

T.V. REPAIR

■ **SVS TV రిపేర్స్ : 83677 16961** LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-775029]

Wanted

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779862]

■ మధురవాడ ఐటీ పార్క్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8గం॥లు, 12గం॥లు. Salary + PF + ESI సదుపాయం కలదు. ఫోన్: 83099 83483, 96525 49153 [V-3680]

■ విశాఖపట్నం పోర్ట్‌లో పనిచేయుటకు చదువుకున్న సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 లేదా 12 గంటలు డ్యూటీ, జీతం : 10,000/- నుండి 16,000/-. ఫోన్: 90142 40367, 83093 64893 [V-6042]

■ **Unisex Hairdresses -2 No. Sal : 20k- +** Incentives, Gent Hairdresses -1 No. Sal : 15k/- + Incentives, Beautician-2 No (F) Sal : 15k + Incentives, Minimum Exp : 3y Condition Apply. Ph : 73000 11109 [V-776974]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

డాక్యుమెంట్స్ పోయినది

హెూటి శ్రీనివాసరావు S/o ఆదినారాయణ, డోర్ నెం : 39-33-76/6, మాధవధార, వుడా కాలనీ, కమ్యూనిటీ హాల్ దగ్గర, విశాఖపట్నం. నేను తేది.20-12-2022న జగదాంబ సెంటర్ నుండి సూపర్‌బజార్ రోడ్‌లో ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్ యొక్క రెండు లింక్ డాక్యుమెంట్స్ నెం : 904/2020 & 553/2020 పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి తెలియజేయండి.
92478 97294

■ వైజాగ్ క్రైస్తవ బుక్‌షాపులో పనిచేయుటకు 30 సం॥రాల క్రైస్తవ స్త్రీలు కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ & కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. జీతం : 10K. ఇళ్ళు ఇవ్వబడును. ఫోన్ : 98662 68791 [V- 775033]

■ సీతమ్మధారలో లేడిస్ బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన బ్యూటీషన్ కావలెను. ఫోన్: 83746 02666 [V- 775088]

■ కన్‌స్ట్రక్షన్ ప్రోజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Freshers కూడా సంప్రదించండి. (టూ వీలర్ ఉంటే మంచిది). ఫోన్ : 78010 03940 [V- 775034]

■ 10th, Inter, ITI, డిప్లొమా, మెకానికల్, ఎలక్ట్రికల్, CNC Jobs అనుభవం బట్టి జీతం 20వేలు వరకు. బయోడేటా, ఆధార్‌కార్డ్, వాట్సాప్ చేయండి. CISS, Vizag. Whats App : 77029 59468 [V- 693]

■ విక్రాంత్ సెక్యూరిటీ : దువ్వాడ VSEZలో పనిచేయుటకు 10th పాసై 40సం॥లోపు గల సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం + ESI, PFతో కలిపి రూ. 15,000/-. వసతి కలదు. ఫోన్ : 91001 03011, 93810 02237 [V- 1715]

■ మధురవాడ దగ్గరలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 11వేలు నుంచి 15వేలు. డ్యూటీ 8 గం॥లు. వయస్సు : 50 వరకు. ఫోన్ : 97051 56333, 97057 67888 [V-1714]

■ **Looking for Educated and Experienced** Personnel for the following roles in Reputed Sweets Shop & Backery. Store Manager, Chshier, Accountent Eligible Candidates please Cont : 88894 19999 [V-778122]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్, 26 వర్కింగ్ డేస్, Age : 45 to 53. స్థలం : గాజువాక (నైట్), కలెక్టరేట్, పెదగంట్యాడ, మధురవాడ, MVP కాలని (నైట్). ఫోన్ : 89857 49622 [V- 5620]

■ **Wanted Telecallers, Marketing** Executives, Managers, PRO's and Agents, Part or Full time. Cont : 93464 10329 [V-1710]

■ **Wanted Female Staff And Working** Partner for A Matrimony Consultancy at MVP, Need Good Communication Skills with Computer Knowledge. Ph : 89776 36385 [V- 10076]

■ **Wanted 1. JL's for Maths,** Economics, Commers, 2.Female Tele Callers, Salary upto Rs. 16,000/- Based on Experience Qualification: Any Degree, Job Location: Vizag. Contact: 9248733325, 9248733303 [G-3902]

■ విశాఖపట్నం ఇస్కాన్ టెంపుల్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. 5'.6" ఎత్తు, 10 పాస్ / ఫెయిల్ ఉచిత నివాసం, భోజనం, జీతం: 15,000/- PF & ESI ✆ 70939 31732 [B-1226255]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16,000/- ✆ 96405 28899, 96406 48899 [B-815]

■ ప్రవేట్ మినీ బ్యాంకులల్లో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్, కావలెను. స్థలం: విశాఖపట్నం, సంప్ర॥ సెల్: 9704013331. [W-775775]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సాప్. 9704987227 [G-779866]

■ మార్కెటింగ్ బాయ్స్, ఆయాలు, సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. సంప్ర ✆ 88977 16399 [B-821]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు: 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-787431]

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ **J.Group** కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Quail: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్. 9666688883. [HA-718]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.